## సిఎం సభకు కాంగ్రెస్ శ్రేణుల సన్నాహక సమావేశం



ప్రజాపక్షం/రఘునాథపల్లి: సిఎం రేవంత్‌రెడ్డి ఈనెల 16 న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో రూ.800కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం శనివారం మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని నిడిగొండ, తూర్పుగూడెం, పడమటి గూడెం, ఫతేషాపూర్, రామచంద్రపురం, లక్ష్మి తండ, ఇబ్రహీంపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులకు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శి మంద రమేష్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, నామాల బుచ్చయ్య, లింగాల జోగారెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రావణ్ కుమార్, అశోక్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 09 మార్చి, 2025 | పేజీలు : 08


# భక్తుల కొంగు బంగారం కోటంచ నరసింహుడు

### కోటివరాల క్షేత్రంగా విరాజిల్లుతున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం
### నేటి నుంచి నరసింహుడి బ్రహ్మోత్సవాలు



ప్రజాపక్షం/రేగొండ : భక్తులు కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా, భక్త జన బాంధవుడు గా పేరుగాంచిన కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి నిత్యం పూజలందుకుంటున్నాడు. రేగొండ మండలం లోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామిని సత్య నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చడం స్వామి వారి ప్రత్యేకత, ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమినా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. నేడు ఆదివారం రోజు నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై వారం రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కొడవటంచ క్షేత్రం భక్త జనం పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది. మానసిక రుగ్మతలను పారద్రోలుతూ కోరి మొక్కిన వారి కష్టాలను తీర్చుతుండడంతో రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది. నిత్యం పూజలందుకుంటున్న స్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 10న అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.

### మహిమానిత్వం ఆలయ సన్నిధి

కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సన్నిధి మహిమాన్వితమైనది. మానసిక వ్యాధులతో బాధ పడే వారు స్వామి వారిని కొలిసినట్లయితే వారి వ్యాధులను మటుమాయం చేస్తూ తన భక్తులుగా మలుచుకుని నిత్య పూజలు అందుకుంటూ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేకత చాటుకుంటున్నాడు. ఏదో ఒక మానసిక వ్యాధితో బాధ పడే వ్యాధిగ్రస్తులు ఆలయ ప్రాంగణంలో ఉండి స్వామివారిని కొలుస్తుంటారు. అంతేకాకుండా నిత్యం భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ కోరికలు నెరవేరాలని మొక్కులు చెల్లించుకుంటారు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు జాతర సమయంలో మేక, గుర్రం ప్రభ బండ్ల వాహనాలను కట్టి ప్రత్యేక మొక్కులు చెల్లిస్తారు. సంతానం లేని భక్తులు సంతానం కోసం తడిబట్టలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు.



### లక్ష్మీ నరసింహ స్వామి చరిత్ర

కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి చరిత్ర గురించి ఇక్కడి ప్రజలు ఆసక్తికరంగా చెప్పుకుంటారు. స్వామి వారి మహత్యం మహా గొప్పదని ప్రచారం జరుగుతుంది. వందల ఏళ్లకు పూర్వం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల వంశ మైన తూర్పు రాణి రంగాచార్యులు ఈ ఆలయాన్ని వెలుగులోకి తెచ్చారు. రంగాచార్యులు ఒకనాడు ఆలయ ప్రాంత మందు ఉన్న చేదబావి లో నీరు తోడుతుండగా ఆ చేదలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రతిమ లభించింది. తర్వాత ఆచార్యులకు కలలో కనిపించిన స్వామి బావి సమీపంలో శిలావిగ్రహం రూపంలో ఉన్నట్లు చెప్పి మాయమైనట్లు చెప్పుకుంటారు. అయితే ఎంత వెతికినా స్వామివారి ప్రతిమ కనిపించ లేదు. తర్వాత రంగాచార్యులకు మళ్ళీ కలలో కనిపించిన స్వామి తన విగ్రహం గల ప్రదేశానికి ఆనవాలుగా ఇటుక ఆకారంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం, తాను నిక్షిప్తమై ఉన్నట్లు చెప్పి మళ్ళీ మాయమైనట్లు భక్తులు పేర్కొంటున్నారు. దీంతో రంగాచార్యులు కొడవలి సహాయంతో పుట్ట ను పెకిలించగా అందులో మహిమాన్వితమైన స్వామి వారి విగ్రహం తాకి కొడవలి వంగి పోయిందని కొడవలిని వచ్చిన స్వామి పేర క్షేత్రం కోటంచ గా స్థిర పడిపోయింది. ప్రస్తుతం కొడవటంచ గా పిలవబడుతోంది. స్వామి వారు ఉన్న ప్రదేశం లోనే ఆలయ నిర్మాణం జరిగిందని చెప్పుకుంటారు.

### నిత్యం పూజలందుకుంటున్న నరసింహుడు

నిత్యం పూజలతో కొలవడంతో క్షేత్రం భక్తి పారవశ్యంతో పొంగిపోతుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం వెలసిన కొడవటంచ లో ఒకప్పుడు జాతర తరువాయి 2లో









# గౌడ్ అన్న లొట్టీలు మరిచారు

### బాటిల్లు ఏర్పాటు చేశారు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశపూర్ గ్రామంలో గీత కార్మికులు పూర్వనాటి లొట్లను మరిచి ప్లాస్టిక్ బాటిల్ తాటి చెట్టుకు కళ్ళు తీస్తున్న దానికి ఏర్పాటు చేశారు. ఇది కొత్తగా ఏర్పడుతుంది ఎన్నో సంవత్సరాలుగా కుమ్మరోళ్లు చేసిన లొట్లను గీత కార్మికులు వాటి ని తీసుకువచ్చి తాటి చెట్టుకు ఏర్పాటు చేసి వాటి ద్వారా తెల్ల కళ్ళును తీస్తుంటారు కానీ లొట్లు దూరమై అవి దొరకక గీతా కార్మికులు బాటిల్ ద్వారా తెల్ల కళ్ళును తీస్తున్నారు. తెల్ల గళ్ళు తాగితే చాలా వరకు ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరు తెల్ల కళ్ళును ఆశ్రయిస్తారు. ములుగు జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో గీతా కార్మికులు లేని గ్రామాలలో కూడా కొందరు నిచ్చ



రద్వారా తాటి చెట్లకు ఏర్పరచుకొని ఆ చెట్ల ద్వారా తెలగలను తీసి తాగుతుంటారు చెట్టు నుండి వచ్చిన తెల్ల కళ్ళు ఆరోగ్యానికి మంచి దని అందువల్ల ఆ తెల్ల కళ్ళను అందరూ తాగుతారు కానీ బాటిల్లో పోయడం వల్ల ప్లాస్టిక్ బాటిల్ అవుతుందని ప్లాస్టిక్ బాటిళ్ల నిషేధించారు. అయినప్పటికీ గౌడన్నలు బాటిల్ వదిలి లొట్ల ద్వారా తెల్ల కళ్ళు తీసి పోస్తే బాగుంటుందని అందరికీ తెలిసిన విషయమే కానీ గౌడ్ అన్నలకు లొట్లు లేకపోవడం వల్ల బాటిల్లో పోయడం జరుగుతుందని సమాచారం. తెల్ల కళ్ళు మంచిగున్నది తాగుతుంటే మధురంగుంది. తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా ఎక్కువగా ఇష్టపడేది తెల్ల కళ్ళును పట్టణంలో ఉండేవారు తెల్ల కళ్ళు తాగితే బాగుంటుందని పట్టణంలో నివసించేవారు. సెలవు దినంలో పల్లెటూర్లకు వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు తెల్ల కళ్ళును తాగి వెళతుంటారు. కానీ పల్లెటూర్లో ఉండేవాళ్లు కూడా ఎక్కువగా తెలగలను ఇష్టపడతారు ఎప్పుడు చూసినా తాటి చెట్లకు లొట్లు ఉండాలి కానీ బాటిల్ ఉండడం వల్ల అందరికీ చిత్రంగా కనబడింది దాన్ని చూసినా ప్రజా పక్షం రిపోర్టర్ కెమెరాలో దృశ్యం బంధించడం జరిగింది.

## సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఈనెల 16వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘనపూర్ పర్యటనకు రానున్న సందర్భంగా చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయా ప్రాంతాలను సందర్శించారు. అనంతరం పాలకుర్తిరోడ్డులోని శివునిపల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం కడియం మాట్లాడుతూ రూ.800కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అధికారులు తరువాయి 2లో

# భక్తుల కొంగు బంగారం కోటంచ నరసింహుడు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలోనే భక్తులు మొక్కులు చెల్లించుకునేవారు. భక్తులు కోరిన కోరికలు నెరవేరడంతో జాతర సమయంలోనే కాకుండా నిత్యం స్వామివారికి పూజలు చేసేందుకు భక్తులు ఆలయానికి వస్తుంటారు. కొత్త వాహనాలు తీసుకున్న భక్తులు పూజలు చేసేందుకు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసుకుంటారు. ప్రతిరోజు ఉదయం ఐదు గంటల నుంచి స్వామి వారి సేవా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఎక్కడలేని విధంగా త్రికాల ఆరగింపు కేవలం కొడవటంచ ఆలయంలోనే నిర్వహించడం ప్రత్యేకత. ప్రతి నెల స్వామి వారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నివేదన సమయంలో ఆలయ సన్నిధిలో సమానత్వానికి సూచికగా భక్తులను కూర్చోబెట్టి స్వామివారి ప్రసాదాన్ని అందిస్తారు.

### రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఆలయం

ఒకప్పుడు చిన్న ఆలయంగా ఉన్న కొడవటంచ ప్రస్తుతం పెద్ద దేవాలయం గా ఏర్పడింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనేక నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కోరికలు నెరవేరినా భక్తులు లక్షల్లో చందాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు. రూ.12 కోట్లతో ఆలయ ప్రాకారం, గర్భగుడి పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రెండు కోట్లతో షాపింగ్ మాల్స్, విఐపి గెస్ట్ హౌస్ లు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. జాతరలో ఈసారి రోడ్లు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. పెద్ద రథం తిరిగేందుకు రోడ్లు వెడల్పు చేశారు.

### నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఈ నెల 9 నుంచి 16 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతోంది. 10న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 14, 15, 16 తేదీల్లో జాతర వాహనాలు తిరుగుట, బోనాలు, బండ్లు తిరుగుట, స్వామి వారి పెద్ద రథోత్సవం వేడుకలు జరుగుతాయి. నాగ బలి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

### పెరుగుతున్న భక్తుల తాకిడి

ఒకప్పుడు బ్రహ్మోత్సవాల సందర్భంగా మాత్రమే భక్తుల తాకిడి ఉండేది కానీ ప్రస్తుతం నిత్యం భక్తులు పూజలతో కొడవటంచ పుణ్యక్షేత్రం కళకళలాడుతోంది. కోరిన కోరికలు తీరిన భక్తులు స్వామివారికి పల్లకిసేవలు చేయడం, అభిషేకాలు, పండుగ వేళ పూజలు, కార్తీక మాసంలో చేపట్టే సత్యనారాయణ వ్రతాలు, దీపోత్సవం వంటి కార్యక్రమాలతో స్వామివారి క్షేత్రం మహిమానిత్వం తో విరాజిల్లుతుంది.

### బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

ఈ నెల 9 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాం. చలువ పందిళ్ళు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశాం. బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. తాగు నీటి వసతి, భక్తులు విడిది కోసం ఆలయ ప్రాంగణం సిద్ధం చేశాం. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో జాతర సమీపంలోని రహదారుల ఇరుప్రక్కల జంగల్ కటింగ్ చేపించం. రహదారులకు మరమ్మత్తులు చెపించం. ఈ నెల 10న స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కళ్యాణోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు దంపతులు హాజరై పట్టువస్త్రలు సమర్పిస్తారు.

**ముల్కనురి భిక్షపతి**
**కొడవటంచ ఆలయ చైర్మన్**

# ఎయిర్ పోర్టు భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని, ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయన్నారు. రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. పైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అన్నదండలతో యదేచ్ఛగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్నారన్నారు. భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్టు అనేక పోరాటాల ఫలితంతో ప్రకటించినప్పటికీ నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితుల కోరికల కనుగుణంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు వద్దు .. అభివృద్ధి ముద్దు




**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని గోత్తి కోయ గుడాల్లో శుక్రవారం రాత్రి తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరు తో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలిశాయి. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా మండలంలో తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరు తో మావోలపై వాల్ పోస్టర్లు అంటించటం స్థానికంగా చర్చనీయమైంది. శాంతియుత జీవనం మన హక్కు అంటూనే అనుమానిత వ్యక్తుల సమాచారమిద్దాం... పోలీసులకు సహకరిద్దాం.. అని ఆ వాల్ పోస్టర్‌లలో ఉంది. అంతేకాకుండా మావోయిస్టులు వద్దు ... అభివృద్ధి ముద్దు అంటూ ఆ పోస్టర్ల ల్లో రాసి ఉన్నాయి. ఏది ఏమైనా మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు విలువడటం తీవ్ర చర్చనీయంగా మారింది.కాగా, ఈ పోస్టర్లు ఎవరు వేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

# మనువాద సిద్ధాంతాన్ని బిజెపి అమలు చేయాలని చూస్తోంది

### ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట చంద్రకళ




**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహిళలను బానిసలుగా చూసే మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలను ఖండించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట చంద్రకళ అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం కేకులు కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా తోట చంద్రకళ మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించడంలో ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అవి ధనవంతుల చుట్టాలుగా మారుతున్నాయని విమర్శించారు. దేశంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం 33శాతం మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టం తీసుకురాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మహిళలపై వివక్షత చూపుతుందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని దేశంలో ఉన్న ప్రజలపై బలవంతంగా రద్దు, కులామతాల మధ్య చిచు పెడుతూ మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తూ వాళ్ల అధికారాన్ని కాపాడుకుంటున్నారన్నారు. మహిళలపై జరిగే దాడులపై ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కట్టుదిట్టమైన చట్టాలు అమలుపరిచే విధంగా పనిచేయాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, జిల్లా నాయకులు బీరు భారతి, సింగారపు శైలజ, హంస, మంజుల, గుంటి ఉపేంద్ర, అరుణ, సరిత, భవాని, దివ్య, పర్వీన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల చేయూత



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బండి కోటేశ్వర్ ఇటీవల గుండె పోటుతో హఠాన్మరణం చెందారు.ఈ క్రమంలో 1993 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలను అందించారు.

# సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన ఏర్పాట్లను చేపడుతూ మ్యాపులను రూపొందించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, ఆర్అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, డీపీవో స్వరూప, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, ఎస్ఈ వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):**ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మడుగురి ధనలక్ష్మి , తవ్వ పద్మ, ఎల్లంకి స్వప్న, ఎల్లంకి కృష్ణవేణి, ఎల్లంకి లక్ష్మి , నల్ల రూప, మడగూరి ధనలక్ష్మి , మిట్టపల్లి రేఖ, ఇమ్మడి రాధిక, ఇమ్మడి కృష్ణవేణి, మదూరి సుమతి, కలకోట రమాదేవి, వేల్పూరి సరిత, ఏళ్లంకి లిఖిత,పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సమానత్వం కోసం పోరాడాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహిళలపై రోజురోజుకు అన్ని రకాలుగా హింస, దాడులు, అణిచివేత పెరుగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా మహిళలు పోరాడుతూ, అన్ని రంగాలలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో పి ఓ డబ్ల్యు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభను వసంత, సంధ్యల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు పూలక్క పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక, పీడిత మహిళలందరూ ఈరోజు మాది అని ఆత్మవిశ్వాసంతో ప్రకటించుకున్న రోజే అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం మార్చి 8 అని అన్నారు. పోరాడే మహిళలందరూ తమ పోరాటాలను సమీక్షించుకొని, ఒకరికొక్కరు సంఘీభావం తెలుపుకునే అత్యంత గొప్పదినం ఈరోజేనన్నారు. కానీ కొంతమంది స్వార్థపర శక్తులు మహిళల్ని సామాజిక ,ఆర్థిక, రాజకీయ రంగాలలో వేల సంవత్సరాల నుండి వెనుకబాటుకు గురిచేసిన పాలకవర్గ పార్టీలే నేడు శాలవాలు కప్పుతూ సన్మానాలు చేస్తూ, విందు విలాసాలు చేస్తూ ఇదే గొప్ప మహిళా దినోత్సవంగా ప్రకటించుకోవడం సరికాదన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తూ పని ప్రదేశాలలో వేధింపులు, అణిచివేతలు లేకుండా ఉన్నప్పుడే స్త్రీ,పురుష సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం( పిఓడబ్ల్యు) వరంగల్ జిల్లా కమిటీ సభ్యురాలు శైలేంద్ర, స్వరూప, సౌందర్య, కళావతి, వరలక్ష్మి , కోమల, లక్ష్మి , భాగ్య, వీరలక్ష్మి , చైతన్య , శిరీష, విజయ పాల్గొన్నారు.

# ఎస్ఆర్ యూనివర్సిటీలో మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో ఉన్న ఎస్ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల విభిన్న రంగాల్లో చేసిన కృషిని గౌరవించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అర్చనారెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర సబలీకరణ ప్రాముఖ్యతపై విలువైన సందేశాన్ని అందించారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ ఏవీవీ సుధాకర్, డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. లింగ సమానత్వం ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ విద్యార్థులు మహిళల అభివృద్ధికి సహకరించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకుల విశేష పాల్గొనితో ఈ వేడుకలు మరింత ప్రేరణ ఇచ్చేలా, చిరస్మరణీయంగా ఉందన్నారు.

ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం ఎస్ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహిస్తూనే ఉంటుందన్నారు.

# సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

## నవత ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు టీ పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మహిళ కార్మికులను నవత ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు టీ పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం చేయడం సహజం కానీ మండల కేంద్రాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మొండెం సురేష్ మాట్లాడుతూ కనిపేంచే, కనిపిస్తున్న, మహిళలను, సమాజంలో నిత్యం గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ మహిళా కార్మికును శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మా రెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, పలు గ్రామాల ఆటో యూనియన్ అధ్యక్షులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెపా రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

## అన్ని రంగాలలో మహిళలు ముందుండాలి
## గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్లో ఐఎంఏ హాల్లో జరిగిన మెపా రాష్ట్ర విస్తృ సాయి సమావేశం నిర్వహించారు.మెపా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్,అధ్యక్షులుగా రేగుల మొగిలి ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా బిసా రమేష్ ముదిరాజ్,ట్రెజరర్ మధుసూదన్ ముదిరాజ్,సంయుక్త కార్యదర్శులుగా,సభ్యులుగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా,ఉద్యోగ,సాధికారత లక్ష్యాల కోసం మెపా ప్రయత్నాలు ఉంటాయని ముదిరాజులకు మేమెంతో మాకు అంత అనే విధంగా రిజర్వేషన్లు సాధించుకోవాలని బీసీ( ఏ) ను సాధించుకోవడానికి మనమంతా ఐక్యమత్యంగా కలిసిమెలిసి అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముదిరాజుల బలం బలగం ఉన్నా కూడా మనం వెనుక బడిపోతున్నాం,చైతన్యవంతులుగా మన హక్కులను సాధించుకుందామని,ముదిరాజ్ ల పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడంలో మెపా అండగా ఎల్లప్పుడూ ఉంటుందని ముదిరాజుల నిరుద్యోగుల యువతకు గ్రూప్స్‌కు సంబంధించిన మెటీరియల్స్ ను అందజేయడం జరిగిందని మెపా ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి పలువురికి ప్రైవేట్ కంపెనీలో జాబ్ రావడం సంతోషకరమని మెపా ఒక్క పిలుపుతో పరకాలలో ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయడం సమిష్టి కృ షిగా సంతోషిస్తున్నానని మెపాలో కచ్చితంగా సభ్యత్వాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కొత్తగూడెం జడ్జి భవాని చరవాణితో మాట్లాడుతూ మహిళల పాత్ర చిన్నది కాదు కుటుంబాన్ని బాధ్యతగా తీసుకుంటూ సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని ప్రతి మహిళకు శక్తి ఉం టుంది. సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి. సొసైటీలో మహిళలు ధైర్యంగా ఉండాలని మహిళలు మహాశక్తిగా ముందుకు సాగాలని అన్నారు.మెపా కమిటీ అంతర్జాతీ య మహిళా దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ మహిళామణులకు శాలువాలతో సన్మానించి షీల్డ్ లను బహుకరిం చి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెపా కుటుంబ సభ్యులు, ముదిరాజ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# గోల్డెన్ ఓక్ స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని కాపువాడలోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం ఆటలు, వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ గంటా రవికుమార్ మాట్లాడుతూ, మహిళలు ప్రతి రంగంలో విశేష కృషి చేసి, సమాజ పురోగతికి ఎనలేని తోడ్పాటు అందిస్తున్నారని, ఉపాధ్యాయులుగా, తల్లులుగా, నాయకులుగా మహిళలు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదని, విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవ భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యమైనవి అని అన్నారు. అలాగే, ఈ వేడుకను విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.



# బ్రిలియంట్ హైస్కూల్‌లో ఓపెన్ హౌస్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నగరంలోని కరీమాబాద్ లోని బ్రిలియంట్ హైస్కూల్‌లో 2024.25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడానికి ఓపెన్ హౌస్, మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 105 పైగా ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు. ఇందులో హైదరాబాద్‌లోని వన్ లెర్న్ అకాడమి నుంచి రీజినల్ మేనేజర్ రత్నజ్యోతి రుద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా తల్లులను మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బేతి కవిత, నిర్వాహకులు అవినాష్ బండి, మోహన్ బండి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ మహిళ డెయిరీ కొత్త బ్రోచర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మహిళ డెయిరీలో శనివారం అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ ఆధ్యక్షతన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితిలో అధిక పాలు సరఫరా చేసిన సభ్యులకు బహుమతులు అందజేసారు. డెయిరీ చరిత్ర పనిచేసే విధానం అందిస్తున్న సేవలు తెలిపే కొత్త బ్రోచర్లను అధ్యక్షరాలు ధనశ్రీ, జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. డెయిరీలో పనిచేస్తున్న నలుగురు మహిళ సిబ్బందికి పురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో రజిత, కొండ సుజాత, సులోచన, శోభరాణి, జంపాల రాజేశ్వరీ, రజిత, రమాదేవి, ఆరుణ డెయిరీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.



# వంగర ప్రభుత్వ అసుపత్రిలో 'వరల్డ్ ఉమెన్స్ డే'

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసారు. మహిళ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలను సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రెహమాన్, డా. రుబీనా, డా. రాజశేఖర్, రవీందర్ రెడ్డి, హెడ్ నర్సు అరుణ, సూపర్వైజర్లు వాణి, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్డెన్ ఓక్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్స వేడుకలు



**మన తెలంగాణ/ఖిలా వరంగల్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోల్డెన్ ఓక్ స్కూల్ ఛైర్మన్ గంట రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ మనోహర్‌రావు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్



**ప్రజాపక్షం, కమలాపూర్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామంలో ఎంపిడివో గుండె బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా గ్రామసభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ హాజరైన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని, ఈ సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకెళ్ళాలని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. రాబోయే చట్టసభలకు జరిగే ఎన్నికలలో మహిలలకు 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నందుకు మహిళా సమాజం చాలా సంతోషపడాలని తెలిపారు. మహిళలకు సమాజంలో పూర్తి గౌరవం పొందే విధంగా పాలకులు చట్టాలను ఇంకా రూపొందించాలని కోరారు. అనంతరం మహిళా దినోత్సవ సంధర్భంగా కేక్ కట్ చేసి ఝాన్సీ రాణిని మహిళా సమాఖ్య నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాహిత్ రెడ్డి, ప్రోగాం కన్సల్టెంట్ రాజేంద్ర, మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్‌డే సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/కాజీపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కాజీపేట మండల 45వ డివిజన్ పరిధిలో కడిపికొండ మున్సిపల్ కార్యాలయంలో 45వ డివిజన్ మహిళా నాయకురాలు నర్మేట కృష్ణవేణి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి చీరలు పంపిణీ చేసి శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంమాట్లాడుతూ ప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గలమహిళాతెలంగాణ ఉజ్వల భవిష్యత్తు మన మహిళలలే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కి గ్యాస్ ,కోటి మందిమహిళలనుకోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ తన శుభాకాంక్షలు, అభినందనలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస రెడ్డి, కడిపికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కురి రమేష్, తరాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్, వారి సతీమణి, రాంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, వెంకటస్వామి, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరుప్పుల కోటి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, రాజు,హరీష్,నరేష్, మహిళ కాంగ్రెస్ నాయకులు కోమల,స్వర్ణ, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## యూజిసి నూతన ముసాయిదా, బిల్లు,
# యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేవే

### కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై వెంకయ్య




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన యు జి సి నూతన ముసాయిదా, బిల్లు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై వెంకయ్య అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ప్రొఫెసర్ వై వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ మొత్తం విద్యను కాషాయీకరిస్తూ పాఠ్యాంశాలను మారుస్తూ చరిత్రని వక్రీకరిస్తు విద్యారంగాన్ని అశాస్త్రీయం వైపు తీసుకెళ్లడానికి కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ ఎంఎన్‌సి విద్యా సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు . ఈ దేశంలో విద్య పేద వర్గాలకు అందని ద్రాక్షల మారిందని అన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, పి నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల కనీసం శిత్తశుద్ధి కూడా లేదన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదంటేనే ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఉన్న బాధ్యత ఏంటో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో 7000 కోట్లకు పైగా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. దీనివల్ల విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. 4 ప్రైవేట్ యూనివర్సిటీలకు జెట్ స్పీడ్ లో అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీ లను నియమించకుండా యూనివర్సిటీ అభివృద్ధిని కుంటుపరుస్తుందన్నారు. తక్షణమే రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని అలాగే యూనివర్సిటీలకు వీసీ లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు,పిడిఎస్‌యు మాజీ సహాయక కార్యదర్శి బండి కోటేశ్వర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా గుర్రం అజయ్, మర్రి మహేష్, కోశాధికారిగా పవన్, ఉపాధ్యక్షునిగా సుమంత్, సహాయక కార్యదర్శిగా సందీప్, కమిటీ సభ్యులుగా ఉడత గణేష్, శ్రీను, అనిల్, రాజేష్, శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి డాక్టర్ వనజ పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ వనజ మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజంలో ఆడపిల్లలపై చిన్న చూపు చూడరాదని, వారికి అవకాశం ఇస్తే అన్ని రంగాలలో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్‌రాజ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## మహిళ సమానత్వ సాధనకు ఉద్యమించాలి




సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా, మహిళ సమానత్వ సాధనకై ఉద్యమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం మార్చి 8 రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు బి లక్ష్మి , గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత, జెట్టి విజయలక్ష్మి , ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా హక్కులు

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా హక్కులు కల్పించాలని మహిళలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా నైపుణ్యత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందున్నప్పుడే సమన్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘం టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాలతి పిలుపునిచ్చారు. శనివారం అఖిల భారత మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ కే. ఈ సందర్బంగా మాట్లాడారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగా నియమకాల్లో పురుషులతోసమానంగా రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలని పార్లమెంట్ అసెంబ్లీ పురుషులతో సమానంగా సీట్లు కేటాయించాలని ఇప్పటికి కొన్ని పాలక వర్గ పార్టీలు మహిళలను గుర్తించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిరెడ్డి లక్ష్మి , రజిత, లావణ్య,సంగీత, ప్రేమలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి సమావేశాలు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వేములవాడలో మార్చి 10,11,12 తేదీలలో జరిగే రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ హాజరై మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా కూడా నేటికీ దళితులు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉందని, దళితులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి, కుల నిర్మూలన లాంటి సమస్యలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, ఇప్పటికీ దేశంలో దళితులపై అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోతున్నాయని, దీనికి కారణం దేశంలో, రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం ముమ్మరం చేసి ఎప్పటికప్పుడు చట్టపరంగా దోషుల కు శిక్షలువిధిస్తే దళితులపై జరుగుతున్నటువంటి దాడులు పునరావృతం కాకుండా పోతాయని అన్నారు. దళితులకు అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ అభయాస్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిని మార్చి బడ్జెట్లో ప్రత్యేక ప్యాకేజీగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి హ్మామకొండ జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, పోశయ్య, గడ్డం సంజీవ్ కుమార్, రేణిగుంట్ల సాంబయ్య పార్లపల్లి తిరుపతి ,మణికంఠ , రవి, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో కరాటేలో సత్తా చాటిన గూడ చైతన్య

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన శ్రీచైతన్య ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి చాంపియన్ షిప్ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం, మొదటి విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. తండ్రి రవీందర్, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలలో రాణిస్తున్న చైతన్యను మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు పాఠశాలలో చదువుతున్న చైతన్యను పలువురు అభినందించారు.

## మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహాత్మ హెల్పిగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంట రవీందర్ శనివారం పాలకుర్తి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శోభారాణి, కానిస్టేబుల్ అశ్విని, ఎస్ఐ లింగారెడ్డి, సతీమణి నిర్మలాదేవిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు గౌరవింపబడినపుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, విష్ణుమూర్తి, ఎస్ఐ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘన ంగా జరిగాయి. శనివారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం మహిళా సంఘం అధ్యక్షురాలు అంచూరి కమల మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, పురుషుల కంటే మహిళలే అన్ని రంగాలలో రాణిస్తున్నారని వివరించారు. అదేవిధంగా తిడుగు గ్రామంలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా సంఘ సభ్యులను సన్మానించారు.

## శ్రీ సరస్వతి పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి పాఠశాలలో శనివారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ విజయాలు సాధించాలని, క్రమశిక్షణతో చదువుకునే సమాజంలో గౌరవమైన స్థాయికి ఎదగాలని సూచించారు.కరెస్పాండెంట్ రాపెల్లి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం అభ్యాస, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సహపాఠుల అనుభవాలు స్మృత్మలతో విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా మహిళ దినోత్సవం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శనివారం రోజున మథర్ తెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మథర్ తెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో కళాశాల మహిళా అధ్యాపకులు, మహిళా విద్యార్థులు తమ ప్రతిభను కనపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అడవెల్లి నవత మహిళల అభ్యున్నతిని కొనియాడారు. కళాశాలలో బోధించే మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ Dr.T. శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పడాల పవన్ , తదితర విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నా రు.

# మహిళలను గౌరవించే సమాజం బాగుపడుతుంది



**ప్రజాపక్షం/గజ్వేల్:** మహిళలను గౌరవించే సమాజం బాగుపడుతుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ మహిళా కౌన్సిలర్లను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, సమాజంలో మార్పు తీసుకురావాలంటే మహిళా మూర్తుల పాత్ర కీలకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మేనమామ కానుకగా ఆడబిడ్డలను గౌరవిస్తూ కల్యాణ లక్ష్మి పథకంతో రూ లక్ష ఆర్థిక సాయం, గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం, న్యూట్రిషన్ కిట్లు, బీడీ కార్మికులకు, వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు నేరుగా పెన్షన్లు, ఆడపిల్లలకు గురుకుల విద్య అందించిన ఘనత కేసీఆర్ దని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్లు వంటేరు ఉమా గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య గుప్త, బబ్బూరి రజిత గౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గుంటుకు శిరీష రాజు, మంగ్యర్తి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివ, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, అత్తెల్లి మాధవి శ్రీనివాస్ గుప్త, చీర్ల శ్యామల మల్లేశం, మామిడి విద్యారాణి శ్రీధర్, బొగ్గుల చందు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంజులా రెడ్డి, సునీత, ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ, అల్వాల బాలేష్, కో ఆప్షన్ సభ్యులు ఉమర్, అహ్మద్, ఫర్జానా, రజియా తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాపు దగ్ధం

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో కిరాణా షాప్ దగ్ధమైన సంఘటన మనోహరాబాద్ మండలంలోని రామాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యాదమ్మ కిరాణా షాపు నడిపించుకుంటూ జీవనం సాగించేది.రోజు మాదిరి లాగే రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లింది. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణంలోని సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం జరిగినట్లు బాధితురాలు యాదమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. తనని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ శనివారం ఘటన స్థలానికి చేరుకుని కిరాణా షాప్ ని పరిశీలించారు. అనంతరం యాదమ్మ ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన తమకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మర్కంటి బిక్షపతి, కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, భాస్కర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మార్కండే, బాబు, ప్రభాకర్, సాయికుమార్, సురేందర్, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలలో చనిపోయిన కోళ్ల వ్యర్థాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తండా గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాలలో వద్ద వేసి తగలబెట్టడంతో గ్రామస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తండావాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లడ్ ఫ్లూ నేపథ్యంలో పౌల్ట్రీ ఫామ్ లలో రోజుకు వందల కోళ్లు చనిపోవడం జరుగుతుందని పౌల్ట్రీఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాల్లో వేయడంతో కోళ్ల వ్యర్థాల వాసనకు గ్రామస్తులు గ్రామంలో ఉండలేకపోతున్నామన్నారు. అలాగే చనిపోయిన కోళ్లను వీధి కుక్కలు గ్రామంలోకి ఎత్తుక రావడంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని చనిపోయిన కోళ్లను గుంత తీసి గుంతలో పూడ్చి పెట్టేలా చూడలే కాని రోడ్లపై చనిపోయిన కోళ్ల వ్యర్థాలను వేయకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన గురయ్యారు. పంట పొలాల్లో చనిపోయిన కోళ్ల వ్యర్థాలను వేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. కోళ్ల వ్యర్థాల వాసనతో గ్రామంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు సుభాష్ నాయక్, మున్న నాయక్, బాలు నాయక్, భాస్కర్ నాయక్, ఉమ్లా నాయక్, నరేందర్ నాయక్, సురేష్ నాయక్, రాజేందర్ నాయక్, చింటు నాయక్, తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారామ క్షేత్ర వార్షికోత్సవ సంబరాలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రముఖ పాములపర్తి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య గణపతి పూజ, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, అంకురార్పణ, ధ్వజ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసము, ప్రదోషకాల పూజ, మహాస్నపనము, వసంతోత్సవము, సుదర్శన హోమము, ధాన్య, శయ్యాధివాసము తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏంబరి రామచంద్రం, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధర్మకర్త హరిపంతులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్యాంసుందర్ గుప్త, కృష్ణారెడ్డి, కనకయ్య ముదిరాజ్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం, విమాన గోపుర సుదర్శన ప్రతిష్ఠ తదితర జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## అహ్మదీపూర్ లో... ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష



**ప్రజాపక్షం/గజ్వేల్:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల శ్రీ సీతారాముల కల్యాణంకు గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పానికి చక్కటి స్పందన వస్తుండగా, గజ్వేల్ శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు ఆధ్వర్యంలో అహ్మదీపూర్ గ్రామ భక్తులు పెద్ద ఎత్తున రామాలయంకు చేరుకొని గోటితో వడ్లను ఒలిచారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో ఆలయ సముదాయం మార్మోగగా, భద్రాచల గోటి తలంబ్రాల పవిత్రత, విశిష్టత, ప్రాముఖ్యతలను రామరాజు భక్తులకు వివరించారు. మొదటి సారిగా మా గ్రామానికి గోటి తలంబ్రాలు రావడం పూర్వ జన్మ సుకృతం కాగా, ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఏటా ఇలాంటి అవకాశం తమకు కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. భద్రాచలం వెళ్లలేక పోయినప్పటికి చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు.

## రాజకీయ లబ్ధి కోసం అమాయకులను రెచ్చగొట్టొద్దు



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాజకీయ లబ్ది కోసం బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి అమాయకులను రెచ్చగొట్టొద్దని కాంగ్రెస్ నేతలు హితవు పలికారు. గజ్వేల్ ప్రజలు మూడు సార్లు బుద్ది చెప్పినా ఆయన నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వం కోల్పోయిన ఆర్అండ్ఆర్ కాలనీ బాధితులలో కలిసి వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ నిర్మాణం పేరిట నిర్వాసితులను కెసిఆర్, హరీష్ రావు నిలువున ముంచి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు, రూ కోట్ల నగదు దోచిపెట్టినట్లు తెలిపారు. కెసిఆర్ క్యాంపు ఆఫీస్ లో స్వయంగా హరీష్ రావు ప్రతి ఇంటికి ఖర్చుల కింద రూ.50 వేలు ఇచ్చినట్లు ప్రకటించగా, మరి ఆ నిధులు ఎవరికి దోచిపెట్టారని నిలదీశారు. నిర్వాసిత గ్రామాలలో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేతలు అక్రమంగా స్థలాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. కనీసం గుడి, బడి, స్మశాన వాటిక, కబ్రిస్తాన్ కోసం స్థలాలు మిగల్చకుండా కాజేసిన నీ అనుచరులను ముందు నిలదీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అండతో హత్యా రాజకీయాలు ప్రోత్సహించినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా గజ్వేల్ ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణ బాధితులను ఆదుకుంటామని హామీ ఇవ్వగా, అధికారం కోల్పోయాక మాయ మాటలతో బాధిత కుటుంబాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు సుఖేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి, అంజి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, జమీర్, జంహగీర్, దప్పు గణేష్, అహ్మదీపూర్ బల గౌడ్, శ్రవణ్, అరుణ్, ఉపేందర్, ప్రమోద్, పిట్ల శ్రీను, రాములు, సత్తయ్య పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన మహిళలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి గజ్వేల్ నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ జండా ఊపి బస్సులను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీటవేస్తూ అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ అంజి, నాయకులు నరసింహారెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అంజద్, సురేష్, ప్రభాకర్, అజహర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి అనుగ్రహం అందరి మీద ఉండాలి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ మండలం పేరూరు గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ మహోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మెదక్, మాచవరం పిఏసిఎస్ చైర్మన్ లు హనుమంత్ రెడ్డి, సీతారామయ్య, నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, ప్రభాకర్, రామచంద్ర రెడ్డి, ఏగొండ, రాములు, మల్లేశం, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు, డిబిఎఫ్,ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ కార్మికులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పరిశుద్ధ కార్మికులను మహిళా సంఘాల మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సన్మానించుకున్నామన్నారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలు గొప్పవని అన్నారు. మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం గొప్పదని అలాగే చాకలి ఐలమ్మ, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి, దేశానికి రక్షణగా నిలిచారన్నారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి, అంగన్వాడీ టీచర్లు రేణుక,మణెమ్మ, దుర్గేశ్వరి, ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/కొహెడ:** మెగా అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండని పోలీసు కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు.జాతీయ మెగా లోక్ అదాలత్ సిద్ది పేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎమ్‌వి యాక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు, ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వంటి కేసులు మొత్తం 3073 కేసులు పరిష్కరించబడినాయి.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్‌కు మించి కేసులు పరిష్కరించబడినాయి అని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో పదవ స్థానంలో నిలిచినందుకు జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారు.త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్ఐ నరసింహారావు త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.



## మహిళ మెడపై పుస్తెలతాడు దొంగలించే ప్రయత్నం

**ప్రజాపక్షం /హత్నూర:** మహిళ మెడలో నుండి నాలుగు తులాల బంగారం పుస్తెల తాడు దొంగలించే ప్రయత్నం చేసిన దుండగుని స్థానికులు చెట్టుకు కట్టేసి దేశ శుద్ది చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన సంఘటన నాగారం గ్రామములో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళ్తే హత్నూర మండలం, నాగారం గ్రామానికి చెందిన చిప్పల్ తుర్తి సుగుణ భర్త ఆశాగౌడ్ అనే మహిళ మెడలో నుండి ఒక వ్యక్తి పుస్తెల తాడును దొంగలించే ప్రయత్నం చేశాడు. దీంతో ఆ మహిళ పుస్తెల తాడును గట్టిగా పట్టుకొని అరుపులు ఆరచింది. అటు వైపున వెళుతున్న స్థానికులు దొంగను పట్టుకొని చెట్టుకు కట్టేసి దేహశుద్ది చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండగుడు సంగారెడ్డి జిల్లా రాంనగర్ కాలనికి చెందిన వ్యక్తిని అతని పేరు విజయ్ అని తెలిపినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని చర్యలు తీసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి

**ప్రజాపక్షం /హత్నూర:** వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ రాష్ట్రం బర్దమాన్ జిల్లా టక్ పుక్కుర్ గ్రామానికి చెందిన బానేశ్వర్ ముర్ము(22) గత రెండు సంవత్సరాల నుండి హత్నూర మండలం బోరుపట్ల గ్రామ శివారులో కిరాయికి ఉంటూ ఆపటోరియా పరిశ్రమ యూనిట్ 1లో పనిచేస్తున్నాడు. శుక్రవారం పరిశ్రమలో డ్యూటీ చేసుకొని రాత్రి ఇంటికి వచ్చి తన రూమ్‌కి వెళ్లాడు. మరుసటి రోజు శనివారం ఉదయం పక్క రూమ్ వాళ్లు బానేశ్వర్ రూమ్‌లోకి చూడగా ప్యానుకు టవల్తో ఉరివేసుకొని వేలాడుతుఉన్నాడు. బానేశ్వర్‌ను కిందికి తీసి చూడగా అప్పటికి మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ కలహాలతో మృతి చెంది ఉంటాడని తరచు పోన్లో తన కుటుంబీకులతో చిరాకు పడుతూ మాట్లాడేవారన్నారు. మృతుని కుటుంబీకుల ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సుభాస్ తెలిపారు.

## ఇల్లాలే ఇంటికి వైద్యురాలు ,మహిళలకు డాక్టరేట్ ఆవార్డు

**ప్రజాపక్షం/సదాశివపేట:** ఇల్లాలే ఇంటికి వైద్యురాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అద్యక్షురాలు పురం రజిని కృపాకర్ అన్నారు. శనివారం నాడు మహిళా దినోత్సవం దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మహిళలు మహిళా దినోత్సవ కేకును కట్ చేసుకుని మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారని మహిళలు భయపడకుండా దైర్యంగా జీవించాలన్నారు. మహిళలు మీరు సహనానికి మారుపేరుగా ప్రేమను పంచడంలోనూ తప్పు చేసిన వారిని వంచిచడంలోనూ పరిస్థితులను ఎదిరించడంలో ,సరిదిద్దడంలోనూ విజయం ద్వారా అందరి ప్రశ్నలకు దీటుగా సమాధానం చెప్పడంలోనూ మీకు మీరే సాటి అని మహిళలందరికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. పాల్గొన్న మహిళలందరికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అద్యక్షురాలు పురం రజిని కృపాకర్, డాక్టరేట్ ఆవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సుజాత, లక్ష్మి, విజయ,నర్సమ్మ, లావణ్య, శ్రీదేవి పాల్గొన్నారు

## మహిళల రాజ్యాణ్యత ఎక్కువ

**ప్రజాపక్షం /సదాశివపేట:** సమాజ పాత్రలో మహిళల ప్రాదాన్యత ఎక్కువగా ఉంటుందని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి అన్నారు. శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరాడి మార్చి 8న మహిళలు తమ హక్కులను సాదించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటియుసి మండల కార్యదర్శి, శంకరప్ప, సాదాక్ అలీ ,మహిళ సమాఖ్య నాయకులు రజిని ,అశ్విని, లత, రాజమ్మ, లక్ష్మి, మాదవి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళదినోత్సవాలు

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** అంతర్జాతీయ మహిళదినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో వివిధ సంఘులా నాయకులు, మహిళసంఘాల నేతలు పలువురిని మహిళలను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి అధ్వర్యంలోల మహిళదినోత్సవం నిర్వహించి పలువురికి శాలువతో సన్మానించారు,అలాగే కాంగ్రేస్ మహిళ నాయకులు రజిత అధ్వర్యంలో రాజారాజేశ్వర కళ్యాణ మండపంలో కేకు కట్ చేసి పలువురువు మహిళలను సన్మానించారు. అలాగే మున్సిపల్ మాజీ చైర్మెన్ అకుల రజిత,వైస్ చైర్మెన్ అనితరెడ్డిలు మహిళలలను సన్మానించారు. ఈ సందర్భంగా అలువురు నాయకులు మాట్లడుతూ తెలంగాణ అడపడుచులకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపట్టి దేశంలోనే తెలంగాణ మహిళలను గౌరవించిందని అన్నారు. 500 వందలకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్లు కరంటు ఉచితం లాంటి పథకాలను కాంగ్రేస్ ప్రభుత్వం నేడు మహిళలల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళ సంఘాలకు వడ్డిలేని రుణాలుపంపిని చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమీటవ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మెన్ బంక చందు, మాజీ మున్సిపల్ చైర్మెన్ అకుల రజిత, వైస్ చైర్మెన్ అనితరెడ్డి, మాజీ ఫ్లోర్ లిడర్ చిత్తారి పద్మ రవిందర్, ఏ ఎస్ ఐ మనేమ్మ, ఎం ఏ ఓ మణేమ్మ, కాంగ్రేస్ నాయకురాల్లు రజిత, సరోజన, సర్ణలత, దండి లక్ష్మి , తదితరులు పాల్గోన్నారు.

## మానవ సృష్టికి జీవం పోసేది 'స్త్రీ'




**ప్రజాపక్షం/అక్కన్నపేట/హుస్నాబాద్:** మానవ సృష్టికి జీవం పోసేది స్త్రీ అని జనహిత సోషల్ సర్వీస్ సొసైటీ సీఈవో గందె మనీషా అన్నారు.హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నీ పురస్కరించుకొని జనహిత సోషల్ సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ,అల్లికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న 30 మందికి ధృవపత్రాలు అందజేసి మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లాలు చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది.మహిళలు చదువుకుంటే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు.మహిళలను చైతన్య పరచడం కోసమే జనహిత సోషల్ సర్వీస్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణాభివృద్ధి సీఈవో పెండ్లి సంపత్ కుమార్,సంస్థ ప్రతినిధి పెసరు రాజుతో పాటుగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను చూసి మాట్లాడాలి




**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** గత రెండు నెల్లుగా పట్టణంలో నడుస్తున్న అభివృద్ధి పనులను చూడకుండ గొప్పలకు ప్రకటనలు ఇస్తే మనకు ఉన్న విలువలు కొల్పోతామని ఏదేని చూసి మాట్లాడుతే దానికి విలువలు ఉంటాయని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడలం లింగమూర్తి అగ్రహం వ్యక్త చేశారు. శనివారం ప్రజాపక్షం పత్రికలో బిఅర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అభివృద్ది పనుల ఎప్పుడు ప్రారంభిస్తారు, శిలఫలాకాలకే పరిమితమా అని వచ్చిన కథనానికి అయన స్పందిస్తు గత రెండు నెలలుగా పట్టణంలో జరుగుతున్న పలు పనులను అయన మా విలేకరితో మాట్లాడుతూ పట్టణంలో ఎల్ ఐ సి కాలనిలో సీసీరోడ్లు, డ్రైనేజిలు, డిపోవెనుకాల,సీసీ రోడ్డు, నేతాజీ నగర్‌లో సిసిరోడ్డు, డ్రైనేజీలు, 1వార్డులో సీసీరోడ్డు,డ్రైనేజీలు, రెడ్డి భవనం, యాదవభవనం, మున్నురు కాపు సంఘ భవనం , ఎల్లమ్మ చెరువు అధునికరణ,పనులు నేటికి 90శాతం పనులు పురోగతిలో ఉన్న చూడకుండ ప్రతిపక్ష నేతలు అభివృద్దిపై ఊకదమ్ముపుదు ప్రకటనలు చేస్తే ప్రజలు సహించరని ఎద్దెవ చేశారు. గత ప్రభుత్వంలో నాయకుల మాదిరగా పనుల విషయంలో అలసత్వం వహించే వాళ్లము కాదని అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం చేపట్టె నాటికి ఖాజాన ఖాలీచేసి ఎంత అప్పుల్లో ఉందో రాష్ట్రప్రజలకు తెలుసని అయిప్పటికిని అభివృద్ధి విషయంలో రాజీ పడకుండ హుస్నాబాద్ పట్టణ మరియు నియోజకవర్గ సమగ్రఅబివృద్దికి హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు ఎంతో ఓర్పుతో నియోజకవర్గం కోసం నిరంతరం కృషి చేస్తు ఎక్కడ లేని విధంగా నిధులను తెస్తున్నరని అన్నారు. ఎప్పుడై ఏ నాయకుడైన అభివృది పనులను చూడకుండ విమర్శలు చేయడం సరికాదని జిల్లాగ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి హితవు పలికారు.

## మహిళ శక్తి అనంతమైనది



**ప్రజాపక్షం /సదాశివపేట:** మహిళా దినోత్సవం సందర్బంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటీసీ సూర మాధవరెడ్డి ఆద్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ,ఆశ వర్కర్లకు , ఆంగన్వాడీ ఆయాలకు ఏఎస్ఎం లకు డ్వాక్రా గ్రూప్ మహిళలకు సీఏలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపిటీసీ సురా మాధవరెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ ఆమె శక్తి యుక్తులు ఆపారం ,ఆమె ఓ ప్రేరణ ఓలాలన, ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు ,దానికి గమ్యమం ,గమనం లేదు , మనిషికి జీవం జీవితమే లేదు. ఆమె లేకుంటే అంతా శూన్యం అందుకే ఆమెకు శతకోటి వందనాలు, అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్, సురా సుబాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్ ,తలారి ప్రకాష్, ధనుంజయ్ ,తలారి దివశ్యం బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలి

**ప్రజాపక్షం /సదాశివపేట:** ఎస్టీ జాబితాలో ఉన్న ఎరుకల కులం వారికి ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ కేటాయించాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదిర్శి మండల పురం గోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎరుకల సమాజం తరపున విజ్ఞప్తి చేయడమైనది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ ఎరుకల సమాజం సుమారుగా 5 లక్షల జనాభా కలిగి ఉన్నామని తెలిపారు. ప్రస్తుతము ఎస్టీ జాబితాలో ఉన్న కొన్ని ఉపకులాలను లంబడా ,గోండు, ఆదివాసి కులాలను రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాజకీయ అవకాశాలు వివిధ హోదాలలో కల్పించుచున్నది. ఈ జాతుల వారు ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ,ఎంపీలు కొనసాగుచు వారి వారి జాతులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయుచున్నారు. ఈ ఇందిరమ్మ, రాజ్యంలో ఎస్టీ ఎరుకల కులం వారు ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందలేదు. మా ఎరుకల సమాజం కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మా వంతు ప్రయత్నం చేసి యున్నామన్నారు. మా ఎరుకుల సమాజానికి ఇప్పటి వరకు ఎటువంటి పదవులు రాలేదు. ఎస్టీ ఎరుకల సమాజమునకు ఈ ఇందిరమ్మ రాజ్యం లో ఎస్టీ ఎరుకల కులం వారికి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ,ఎమ్మెల్యేల కోటాలో కేటాలో కేటాయించాలని ఎరుకల సమాజం అంతయు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎరుకల సంఘం రాష్ట్ర కార్యాలయం నుండి రాష్ట్ర ప్రజలము అందరము కోరుచున్నాము.

# మూగ జీవుల వేదన



## పశువైద్య సిబ్బంది కొరతతో ఇక్కట్లు , శిథిలావస్థలో ఆసుపత్రి భవనాలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** పశువైద్యలు సిబ్బంది కొరతతో మూగ జీవాలకు సకాలంలో వైద్యం అందడం లేదు. ఇటీవల బదిలీల ప్రక్రియ చేపట్టినప్పటికి ఖాళీలు పూర్తి స్థాయిలోభర్తీ చేయలేదు. పశువైద్య సేవల్ని పర్యవేక్షించాల్సిన అధికారులపోస్టులు చాలా చోట్ల ఖాళీలుగా ఉండటం పరిస్థితి తీవ్రతను అద్దం పడుతుంది.ఇకనైనా అధికారులు ,ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం పై దృష్టి సారించాలని పశుపోషకులు కోరుతున్నారు.

**జోగిపేటలో సీపరే దిక్కు....**

జీవాలకు జబ్బు చేస్తే నయం చేసేందుకు పశు వైద్యాధికారులు ,సిబ్బంది లేక పోవడంతో స్వీపర్ తోనే సేవలందిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట ప్రభుత్వ ప్రాంతీయ పశువైద్యశాలలో దుస్థితి ఇది ఇక్కడికి కేటాయించిన పశువైద్యాదికారి, సహాయక పశువైద్యాధికారి ,స్వీపర్, పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సంగారెడ్డి స్వీపర్ జోగిపేటలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. జహీరాబాద్ ఏడిఏ .జోగిపేట ఇన్‌చార్జీగా అదనపు బాధ్యతలు అప్పగించగా ఆయన సరిగా రావడం లేదని రైతుల ఆరోపించారు.

**క్షేత్రస్థాయిలో సమస్యలు**

న్యాల్‌కల్ మండలం మిర్జాపూర్ చాల్కిల్లో ప్రాథమిక పశు వైద్యాశాలలు మరో మూడు చోట్ల ఉప కేంద్రాలు ఉన్నాయి. న్యాల్‌కల్ లో మూడు ధశబ్దాల క్రితం నిర్మించిన భవనం పూర్తిగా శిథిలావస్థలకు చేరుకుంది. మిగితా చోట్ల సొంత భవనాలు లేక ప్రైవేటు అద్దె గదుల్లో కొనసాగిస్తున్నారు. ఇక్కడ మూడు కేంద్రాలకు ఒకే వైద్యుడు ఉన్నాడు. సరిపడా సిబ్బంది లేదు. జహిరాబాద్ మండలం చిరాగ్‌పల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఉండగా మిగతా ఏడు చోట్ల ఉప కేంద్రాలున్నాయి. అన్నిచోట్ల గణనీయమైన అద్దె భవనల్లోనే నిర్వహిస్తున్నారు. ఝరాసంఘం మండలంల మూడు, కోహీర్‌లో 6, మొగుడం పల్లిలో 3, ఆసుపత్రులున్నప్పటికి సొంత భవనాలు సరిపడ్డా సిబ్బంది లేక పశువులకు వైద్యం చేయించాలంటే రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జహీరాబాద్ శివారులోని బీదర్ చౌరస్తా సమీపంలో డివిజన్ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ తర్వాత డివిజన్ కేంద్రాన్ని ఎత్తివేశారు. భవనం నిర్వాహణ కొరపడింది. ఇటీవల ఓ వైద్యుడిని నియమించినప్పటికి సహాయక సిబ్బంది లేదు. ఖేడ్ డివిజన్ పరిధిలో 11 పశు వైద్యులు పోస్టులకు ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖేడ్ డివిజన్ పరిధిలో 10 ప్రాథమిక పశు వైద్య శాలలు 6 రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లు ఉన్నాయి.

**ఇబ్బందులు లేకుండా చూస్తూన్నాం**

పశువైద్య సేవలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం ఖాళీలు ఉన్న చోట డిప్యూటేషన్ , పద్దతిలో సర్దుబాటు చేస్తున్నాం ఖాళీల కారణంగా కొంత ఇబ్బంది ఉన్నా వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకుంటాన్నాం. ప్రస్తుతం మందుల కొరత లేదు. భవనాల సమస్యను పరిష్కరించి తగు చర్యలు తీసుకుంటాము.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని తీగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఆర్‌ఎంపీ డాక్టర్ రమణ తల్లి గోపమ్మ మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, నలమాస రమేష్, మొలుగూరి యాకయ్య, భార్గవ్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, యాక సోమయ్య, మేడారపు సుధాకర్, యాకయ్య, ప్రశాంత్, మధు, సాగర్, కర్ణాకర్, దీపక్, సురేష్, కిషన్ నాయక్, బిర్రు సోమేశ్వర్, నీరటి చంద్రయ్య, తదితరులున్నారు.

## అగ్నిమాపక కేంద్రం, రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రానికి నూతన అగ్రిమాపక కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి కోటి ఐదు లక్షల యాభై వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండలంపై ప్రత్యేక శ్రద్దతో మండలానికి నిధులు మంజూరు చేసారని బ్లాక్ కాంగ్రెస్ అధక్షుడు కోట రాజబాబు శనివారం ప్రకటనలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాకా మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండలకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న శాశ్వత అగ్నిమాపక కేంద్రానికి 18 మంది సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమాకం చేస్తున్నట్లు తెలిపారు.దీంతో మండల ప్రజలతో పాటు కాటారం,మహాముత్తారం,పలిమెల మండలాలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.రాబోయో రోజుల్లో మరిన్ని నిధులతో మండల అభివృద్ధి జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.అగ్ని మాపక కేంద్రం,రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## మహిళల సమానత్వ దోపిడీ విముక్తికీ ఉద్యమించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మహిళలు సమానత్వ దోపిడి విముక్తికై ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఆహాల్య పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐటియు ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వయించారు. అంతకు ముందు నాగులకుంట బ్రిడ్జి నుండి నెహ్రూ పార్కు వీదుగా రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా విజేందర్, రాపర్తి రాజు, ఆహాల్య మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు చూస్తూనే వివిధ వృత్తులలో డాక్టర్‌గా, యాక్టర్‌గా, కలెక్టర్‌గా టీచర్‌గా పోలీసుగా సైన్యం, గగణతలంలో సైతం మహిళలు రాణిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని మహిళలపై పని భారాన్ని తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లు అవుతున్నా మహిళలపై దాడుదలు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చీర రజిత, మోకు భవాని, సుదగాని సుమ, నిర్మల మమత, అంజమ్మ, నవనీత, బండ రామ, శ్రీలత కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా సాధికారత ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళలు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలపై గుర్తు తెలియని వ్యక్తులు టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేశారని, అసత్య ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని ఇలా ప్రజలను మభ్య పెట్టేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరముందన్నారు. పాలకుర్తి అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు ఈ కుట్రలను ఖండించాలన్నారు. రైతుల కోసం సాగు నీరు అందించేందుకు స్వంత ఖర్చులతో కెనాల్ కాలువలు పూడికతీత పనులు వారు చేయిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు హమ్యా నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ మంజుల భాస్కర్, మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, సురేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్, నాయకులు ఉష, శోభ, నెహ్రూ నాయక్, మొలుగూరి యాకయ్య, నలమాస రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దాంశెట్టి శ్రావ్యకు సన్మానం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇటీవల కర్ణాటకలోని శృంగేరిలో జరిగిన 701 భగవద్గీత శ్లోకాలపై జరిగిన పోటీలలో పాల్గొని రూ.21వేల నగదు బహుమతి పొందిన జఫర్‌గడ్‌కు చెందిన దాంశెట్టి శ్రావ్యను మహిళా సంఘాలు, అవోపా మండల శాఖ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రతినిధులు శ్రావ్య, దొడ్డ ఉమ, ధనమ్మ, సమత, అంబిక, స్వాతి, అనూష, భాగ్య, స్రవంతి, గీత , మాధవి, శ్రీదేవి, విజయ, ప్రావీణ్య, మాధవి, విశాలి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఈనెల 16న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలంలోని తమ్మడపల్లి ఐ, ఉప్పుగల్లు, రఘునాథ్‌పల్లి, కూనూరు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలతో మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సభను విజయవంతం చేయడం కోసం గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జర్ రాజు, జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్, ఇల్లెందుల శ్రీనివాస్, మోహన్‌రావు, కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ అనిత సుధాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే మహిళ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రామకిషన్, సూపర్‌వైజర్ సులోచన, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువత సేవలు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రెయిన్‌బో యూత్ అసోసియేషన్ యువత సేవలు స్ఫూర్తిదాయకమని గ్రామస్థులు అన్నారు. మండల పరిధిలో అక్కరాజుపల్లి బస్టాండ్ వద్ద రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమంచినీళ్ల వెంకటయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అధ్యక్షులు భోగం అనూప్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అద్యక్షులు అంకం రాజు, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, జొన్నగోని రవీందర్, రాజు, అక్తర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంతోపాటు మండలంలోని బోజ్యతండా గ్రామ పంచాయితీలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయితీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితిలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్‌లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ జుంలాల్ నాయక్, లావుడ్య తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ ముడావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

